
హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు**:
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)


కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.



హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.


©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో " బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
    - పిల్లల వయస్సు
    - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
    - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
    - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
    - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 3: యోసేపును గురించి మరియు మోషే పుట్టుక గురించి పరిచయము . . . . . . . 1
2. యోసేపు - పానదాయకుల అధిపతి, భక్ష్యకారుల అధిపతి . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 3: యోసేపును గురించి మరియు మోషే పుట్టుక గురించి పరిచయము

యోసేపు జీవితచరిత్ర ఆదికాండము చివరి పదమూడు అధ్యాయాలలో వ్రాయబడింది. దాదాపు 90 సంవత్సరముల కాలాన్ని ఆ అధ్యాయాలు వివరిస్తాయి. యోసేపు జీవితాన్ని వివరించడానికి ముందుగా ఆ అధ్యాయాలు మనము జాగ్రత్తగా చదవాలి. యోసేపు జీవితంలో ప్రతి పరిస్థితిలో దేవునిసహాయము మనము చూడగలము. కరవు సమయములో యోసేపు తన కుటుంబాన్ని రక్షించగలిగాడు. యోసేపు క్రీస్తుకు గుర్తుగా ఉన్నాడు. యోసేపు తండ్రిచేత ఎంతో ప్రేమించబడ్డాడు, కానీ తండ్రినుండి దూరం చేయబడ్డాడు. తనను ద్వేషించే వారిచేత ఎన్నోహింసలుపొంది చెరసాలలో వేయబడి చనిపోయేస్థితికి వచ్చినా దేవుని యందలి విశ్వాసాన్ని వదిలిపెట్టలేదు. మరణమును తప్పించుకుని తిరిగి చెరసాల నుండి బయటకు వచ్చాడు. ఐగుప్తుదేశములో ఎంతో గొప్ప స్థానంలో ఉంచబడ్డాడు. ఐగుప్తులో తనకు కలిగిన అధికారాన్ని బట్టి తన కుటుంబపువారు కరవుచేత మరణించకుండా కాపాడాడు. వారికి అందరికీ ఎన్నో బహుమానాలు కూడా ఇచ్చాడు.

ప్రభువైన యేసు కూడా తన తండ్రియైన దేవుని చేత ఎంతో ప్రేమించబడ్డాడు, కానీ తండ్రికి దూరమయ్యాడు. దుష్టుల చేత ఎన్నెన్నో శ్రమలను పొంది సిలువ వేయబడి తిరిగి లేచి పరలోకమునకు ఎక్కిపోయాడు. యేసు పరలోకమునందు ఆసీనుడై నిత్యమరణము నుండి పురుషులను ,స్త్రీలను, బాలురను, బాలికలను తప్పిస్తూ తన ఆశీర్వాదాలను అందరికి అనుగ్రహిస్తున్నాడు.

యోసేపు జీవితం ఎంతో ఆసక్తిగా, ప్రేరేపించేదిగా ఉంటుంది. యోసేపు ఎదుర్కొన్న పరిస్థితులన్నింటిలో కూడా దేవుడు అతనికి తోడుగా ఉన్నాడు అనే విషయం పిల్లలకు పదేపదే గుర్తు చేయాలి. ప్రభువు మనందరి జీవితాలలో జరిగే విషయాలలో తోడుగా ఉంటూ, అన్నింటిని మన మంచికొరకు తన మహిమకొరకు జరిగిస్తాడు.

ఇశ్రాయేలీయులు 430 సంవత్సరములు ఐగుప్తు దేశములో బానిసలుగా జీవించారు. నిర్గమకాండములో మోషేను గురించి వ్రాయబడింది. ఇశ్రాయేలీయుల పట్ల దేవుడు కలిగియున్న ప్రణాళికను అబ్రాహాముతో నిబంధన చేసినప్పటి నుండి మనము గుర్తించవచ్చు. యోసేపు జీవితం చరిత్రలో ఒక భాగం. దేవుడు వాగ్దానములు నెరవేర్చేవాడు అనే విషయాన్ని కూడా మనము ఈ పాఠాల ద్వారా నేర్చుకొనవచ్చు.

ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి తిరిగి కనానుదేశమును రప్పించుటకు దేవుడు మోషేను నాయకుడిగా ఎన్నుకున్నాడు. ఈ విషయాన్ని దేవుడు ముందుగానే అబ్రాహామునకు వాగ్దానం చేశాడు( ఆది. 17: 7,8). మోషే కూడా రక్షకునిగా,యాజకునిగా, నాయకునిగా ఉండి క్రీస్తుకు మాదిరియై ఉన్నాడు. చిన్న బిడ్డ గా ఉన్నప్పుడు క్రీస్తువలె మోషే కూడా మరణము నుండి తప్పించబడ్డాడు.

## అధ్యాయము 2: యోసేపు - పానదాయకుల అధిపతి, భక్ష్యకారుల అధిపతి

**ఆదికాండము 39:20-23;40 వ అధ్యాయము**

**ఉద్దేశము**: మనము కష్టాలలో ఉన్నప్పటికి, ఇతరుల అవసరాలను గూర్చి శ్రద్ధ కలిగి ఉండాలి అని బోధించుట.

**ముఖ్యాంశము**: చెరసాలలో ఉండుట - జైలులో ఉండడం ఎంత భయంకరంగా ఉంటుందో మీకు తెలుసా? మనకు ఇష్టము వచ్చినట్లు ఉండడానికి వీలుపడదు. 24 గంటలు జైలు అధికారులు మనలను చూస్తుంటారు. జైలులో ఎటువంటి స్వతంత్రత ఉండదు.

**గతవారము**: యోసేపుకు ఎదురైన భయంకరమైన పరిస్థితిని గురించి మనము గత వారం చూసాము. పోతీఫరు భార్య తన భర్తకు యోసేపును గురించి అబద్ధాలు చెప్పినప్పుడు, పోతీఫరు తన భార్య మాటలు విని ఆగ్రహముతో నిండిన వాడై యోసేపును చెరసాలలో వేయించాడు. యోసేపు ఎటువంటి శిక్ష పొందవలసిన అవసరం లేనప్పటికి అన్యాయంగా జైలులో వేయబడ్డాడు.

**చెరసాలలో యోసేపు**: యోసేపు చెరసాలలో ఉన్నప్పటికి తన పరిస్థితికి కృంగిపోయి ఒంటరిగా కూర్చొనలేదు. దేవుడు యోసేపునకు తోడైయుండి, అతనియందు కనికరపడి, అతనిమీద ఆ చెరసాల యొక్క అధిపతికి కటాక్షము కలుగునట్లు చేశాడు. ఆ చెరసాలలో ఉన్న ఖైదీల నందరిని యోసేపు చేతికి అప్పగించాడు. వారక్కడ ఏమి చేయాలో అది అంతా యోసేపు చేయించేవాడు. మిగిలిన ఖైదీల కంటె యోసేపు ప్రవర్తన ఎంతో ప్రత్యేకమైనదిగా ఉండి ఉండవచ్చు. అందుకే ఆ చెరసాల అధిపతికి యోసేపుపై కటాక్షము, నమ్మకము కలిగింది. యోసేపు చెరసాలలో ఉన్నప్పటికి దేవుడు యోసేపును మరచిపోలేదు. దేవుడు తనకు తోడుగా ఉన్నందున యోసేపు చెరసాలలో కూడా సంతోషంగా ఉంటూ అందరితో మాట్లాడుతూ సహాయం చేస్తూ ఉండేవాడు. పరిస్థితులన్నీ తనకు వ్యతిరేకంగా ఉన్నా ప్రభువు తనతో ఉన్నాడు అనే ధైర్యం యోసేపును ఎంతగానో బలపరుస్తుండేది. దేవుడు ఒక గొప్ప ప్రణాళికతోనే తనను చెరసాలలో వేయించాడు అని యోసేపు విశ్వసించాడు.

పోతీఫరు తన ఇంటిలోని సమస్తము యోసేపుకు అప్పగించిన విధముగానే, చెరసాల అధిపతి కూడా చెరసాలలోని ఖైదీల నందరిని యోసేపుకు అప్పగించాడు. ఆ చెరసాల అధిపతి యోసేపు పై ఎంతో నమ్మకం ఉంచాడు. అందుకే యోసేపు చేతికి అప్పగింపబడిన దేనిని గూర్చి విచారణ చేయలేదు. ఖైదీల విషయాలన్నింటిని యోసేపు చూసుకునేవాడు. ఎంత అద్భుతమైన సంగతి! యోసేపు తమతో మాట్లాడుతూ సహాయపడుతున్నందుకు చెరసాలలోని ఖైదీలు అందరూ ఎంతో సంతోషంగా ఉండి ఉండవచ్చు.

**పానదాయకుల అధిపతి - భక్ష్యకారుల అధిపతి**: ఒక రోజు ఇద్దరు ఖైదీలు చెరసాలలోకి కొత్తగా వచ్చారు. వారిరువురు ఐగుప్తు రాజైన ఫరో దగ్గర పనిచేసేవారు, కానీ వారు చేసిన ఒక పొరపాటు వలన రాజు కోపపడి వారిని చెరసాలలో ఉంచుటకు రాజసంరక్షక సేనాధిపతికి అప్పగించాడు. వారిలో ఒక వ్యక్తి పానదాయకుల అధిపతి, అంటే -

రాజుకు ద్రాక్షారసము అందించేవాడు. మరొక వ్యక్తి భక్ష్యకారుల అధిపతి - అంటే రాజు భుజించే భోజనప దార్థాలు అన్నింటిని పర్యవేక్షించే వాడు. ఆ చెరసాల అధిపతి వారిద్దరిని యోసేపుకు అప్పగించగా యోసేపు వారికి పరిచారము చేయసాగాడు. ముందురోజు రాజు సముఖములో ఉన్న వారిద్దరు, ఆ రోజు చెరసాలలో ఉండడం వారికి ఎంతో దుఃఖాన్ని కలిగించింది. ఎంత దుఃఖకరమైన మార్పు!

తరువాత వారిరువురూ ఒకే రోజు రాత్రి కలలుగన్నారు, కానీ ఆ కలలు వేరువేరుగా ఉన్నాయి. తెల్లవారినప్పుడు యోసేపు వారి యొద్దకు వచ్చి వారిని చూడగా వారు విచారంగా కూర్చుని కనిపించారు. యోసేపు వారి విచారానికి కారణము అడిగినప్పుడు వారు - " మేము కలలు కంటిమి వాటి భావము చెప్పగలవారెవరును లేరు" అని చెప్పారు. అప్పుడు యోసేపు - "మీరు దయచేసి ఆ కలలు నాకు వివరించి చెప్పండి భావములు చెప్పుట దేవుని ఆధీనమే గదా" అని వారితో చెప్పాడు.

**యోసేపు వారి కలలకు అర్థము వివరించుట**: ముందుగా పానదాయకుల అధిపతి తన కలను యోసేపుకు వివరించాడు. అతడు యోసేపుతో - "నా కలలో ఒక ద్రాక్షావల్లి నా యెదుట ఉండెను. ద్రాక్షావల్లికి మూడుతీగెలు ఉండెను. అది చిగురించినట్టు ఉండెను. దాని పువ్వులు వికసించెను దాని గెలలు పండి ద్రాక్ష ఫలము లాయెను. మరియు ఫరో గిన్నె నా చేతిలో ఉండెను. ఆ ద్రాక్ష ఫలములు నేను పట్టుకుని ఫరో గిన్నెలో వాటిని పిండి ఆ గిన్నె ఫరో చేతికి ఇచ్చితిని" అని తన కలను వివరించి చెప్పాడు. దేవుని సహాయము వలన యోసేపు ఆ కల భావమును గ్రహించగలిగాడు.

ఆ పానదాయకుల అధిపతిని చూచి యోసేపు - "దాని భావము ఇదే ఆ మూడు తీగెలు మూడు దినములు. ఇక మూడు దినములలో ఫరో నీ తలను పైకెత్తి నీ ఉద్యోగము నీకు మరల ఇప్పించును నీవు అతనికి పానదాయకుడవై యున్న నాటి మర్యాద చొప్పున ఫరో గిన్నెను అతని చేతికి అప్పగించెదవు" అని కలను గురించి వివరించాడు. ఆ కల భావమును వినిన తరువాత పానదాయకుల అధిపతి ముఖము ఎంతో సంతోషంతో, నవ్వుతో నిండిపోయి ఉండవచ్చు.

యోసేపు ఆ పానదాయకుల అధిపతిని ఒక కోరిక కోరాడు. యోసేపు అతనితో - " నీకు క్షేమము కలిగినప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొని నా యందు కరుణించి ఫరోతో నన్ను గూర్చి మాటలాడి ఈ ఇంటిలో నుండి నన్ను బయటికి రప్పించుము. నేను హెబ్రీయుల దేశములోనుండి దొంగిలబడితిని. అది నిశ్చయము, మరియు ఈ చెరసాలలో నన్ను వేయుటకు ఇక్కడ సహా నేనేమియు చేయలేదు." అని చెప్పాడు. అక్కడ నుండి బయటపడటానికి అది మంచి అవకాశము అని యోసేపు తలంచాడు.

తరువాత యోసేపు తెలిపిన భావము మంచిదని చూచి భక్ష్యకారుల అధిపతి కూడా తన కలను యోసేపుకు వివరించాడు. అతడు యోసేపుతో - " నేనును కలగంటిని ఇదిగో తెల్లని పిండి వంటలు గల మూడు గంపలు నా తల మీద ఉండెను. మీది గంపలో ఫరో నిమిత్తము సమస్త విధములైన పిండివంటలు ఉండెను. పక్షులు నా తల మీదనున్న ఆ గంపలో నుండి వాటిని తీసికొని తినుచుండెను" అని చెప్పాడు.

ఆ కల మొదటి కల వలె మంచి వార్తను అందించేది కాదని యోసేపు దేవుని సహాయము వలన గ్రహించాడు. నిజానికి అది చాలా దుఃఖం కలిగించేదిగా ఉంది. చాలా బాధగా అనిపించినప్పటికి యోసేపు ఆ కలను గురించి వివరించక తప్పలేదు.

యోసేపు భక్ష్యకారుల అధిపతితో - "ఆ మూడు గంపలు మూడు దినములు ఇక మూడు దినములలోగా ఫరో నీ మీద నుండి నీ తలను పైకెత్తి మ్రానుమీద నిన్ను వ్రేలాడదీయించును. అప్పుడు పక్షులు నీ మీద నుండి నీ మాంసమును తినివేయును" అని చెప్పాడు. ఆ కల విని భక్ష్యకారుల అధిపతి ఎంతగానో క్రుంగిపోయి ఉండవచ్చు.

**కలలు నెరవేరుట**: యోసేపు వివరించిన విధముగా వారిరువురి కలలు నెరవేరాయి అనుకుంటున్నారా? యోసేపు సరిగానే కలల భావము వివరించాడా? అవును, దేవుడు తోడై యుండుటవలన యోసేపు ఆ కలలను వాటి భావముతో వివరించగలిగాడు. మూడు రోజుల తరువాత ఫరో జన్మదినం వచ్చింది. అప్పుడు అతడు తన సేవకులకు అందరికి విందు చేయించి పానదాయకుల అధిపతికి అతని ఉద్యోగము మరల ఇప్పించాడు. భక్ష్యకారుల అధిపతిని చంపించాడు. ఆవిధముగా యోసేపు చెప్పిన కలల భావము నెరవేర్చబడింది.

తన ఉద్యోగము తిరిగి వచ్చినందుకు, తనను చంపనందుకు పానదాయకుల అధిపతి ఎంతగానో సంతోషంతో ఉండి ఉండవచ్చు. యోసేపు సహాయము చేయమని అడిగిన విషయము ఫరోతో మాట్లాడి ఉండవచ్చు, కాని ఆ పానదాయకుల అధిపతి యోసేపును జ్ఞాపకము చేసి కొనకుండా మరిచిపోయాడు. యోసేపును చెరసాలలో నుండి విడిపించుమని అతడు ఫరోను అడగలేదు. యోసేపు ఎంతో

ఆశతో తనను విడిపిస్తారు అని ఎదురు చూస్తూ ఉండి ఉండవచ్చు. కొన్నిరోజుల తరువాత పాన దాయకుల అధిపతి తన మనవిని మరిచిపోయి ఉంటాడు అని యోసేపుకు అర్థమైంది. ఇక తనకు చెరసాల నుండి వెలుపలికి వచ్చే అవకాశం లేదు అని నిరాశ పడి ఉండవచ్చు.

**సందేశము**: యోసేపు ఎంతో అద్భుతమైన యౌవనస్థుడు. ఎవరూ తెలియని దేశములో చెరసాలలో ఉన్నప్పటికి క్రుంగిపోలేదు గాని అక్కడ ఉన్న వారందరితో మాట్లాడుతూ, వారిని చూసుకుంటూ సంతోషంగా కాలం గడిపాడు. చెరసాలలో ఉన్న అధికారులు ఇద్దరికి వారి వారి కలల భావము వివరించాడు. అతడు తన కష్టం కంటె ఇతరుల అవసరాల పట్ల శ్రద్ధను చూపించాడు. ప్రభువైన యేసు కూడా తాను సిలువపై ఘోరమైన బాధను అనుభవిస్తూ

ఉన్నప్పటికి, ప్రక్కనే ఉన్న బందిపోటు దొంగతో, తల్లి అయిన మరియతో, ఎంతో దయగా మాట్లాడాడు (లూకా 23 :43; యోహాను 19:26). తమ సొంత కార్యములను మాత్రమే గాక ఇతరుల కార్యములను కూడా చూడవలెను అని ఫిలిప్పి 2:4 లో వ్రాయబడిన విధముగా ప్రతి క్రైస్తవ విశ్వాసి ఇతరుల పట్ల శ్రద్ధ కలిగి ఉండాలి. యోసేపు క్రైస్తవులకు చక్కటి మాదిరిగా ఉన్నాడు.

**ఉదాహరణ**: రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో కొర్రీ టెన్ బూమ్ తన సోదరితో కలిసి హాలెండ్ లో యూదా శరణార్థులను జర్మనీ (నాజీ) సైనికుల నుండి దాచిపెట్టి కాపాడుతుండేది. కొర్రీ టెన్ బూమ్ ని, ఆమె సోదరిని సైనికులు అరెస్టు చేసి జైలుకు పంపించారు. తమ కుటుంబానికి దూరంగా భయంకరమైన పరిస్థితులలో వారిద్దరూ ఉన్నారు. వారిని ఎప్పుడైనా చంపి వేయవచ్చు అనే పరిస్థితులు ఉండేవి.

కొర్రీ సోదరి అనారోగ్యంతో జైలులో చనిపోయింది.

కాని వారిరువురూ దేవునియందు గొప్ప విశ్వాసము గలవారు. జైలులో ఉన్నప్పుడు అందరికి ధైర్యం చెబుతూ సహాయం చేస్తూ ఉండేవారు. అక్కడ ఖైదీలు అనారోగ్యంతో ఉంటే పరిచర్య చేస్తూ తమ ఆహారాన్ని వారితో పంచుకునేవారు. వారితో బైబిల్ గురించి, దేవుని గురించి మాట్లాడుతూ ఉండేవారు. యోసేపు ఏ విధముగా చెరసాలలో కృంగిపోకుండా, అందరికీ సహాయపడే వాడో అదే విధముగా కొర్రీ, ఆమె సహోదరి కూడా అందరికీ సహాయపడేవారు. వారు దేవుని తెలుసుకున్నారు గనుక త్యాగము కలిగి ఇతరుల పట్ల శ్రద్ధ కలిగి ఉండేవారు.

**అన్వయింపు**: యోసేపు మనకు మంచి మాదిరిని చూపాడు. మనము ఎన్నో కష్టాలలో ఉండి ఎవరూ మనలను ఆదరించడం లేదు అని అనుకోవచ్చు. స్కూల్ లో ఎవరూ స్నేహితులు లేకపోవచ్చు, స్కూల్ లో మిమ్మల్ని ఏడిపించే వాళ్ళు ఉండవచ్చు, లేదా మీ ఆరోగ్యం బాగా లేక చదవడం చాలా కష్టంగా అనిపించవచ్చు. ఇలాంటి సమస్యలు ఎంతో దుఃఖం కలిగిస్తాయి. మీరు ఏమి చేయలేని పరిస్థితులు మీకు ఎదురై ఉండవచ్చు. యోసేపు వలె మనము కూడా ప్రభువు నందు విశ్వాసముంచి ముందుకు సాగాలి. మన పాపములను క్షమించి మనతో ఉండమని దేవుని అడగాలి. అలా చేస్తే మన కష్టాల గురించి ఎప్పుడూ బాధపడకుండా, ఇతరుల అవసరాలను గుర్తించి యోసేపు వలె సహాయం చేసే మనస్సును దేవుడు మనకు కూడా ఇవ్వగలడు.

**కంఠతవాక్యము**: మనకు సమయము దొరికిన కొలది అందరి యెడల మేలు చేయుదము (గలతి. 6:10)

# యోసేపు - పానదాయకుడు & భక్ష్యకారుడు



యోసేపు వారి కలల భావాన్ని వివరించాడు. ఆది. 40

# యోసేపు - పానదాయకుడు & భక్ష్యకారుడు








యోసేపు వారి కలల భావాన్ని వివరించాడు. ఆది. 40

# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| య | ఋ | భ | భ | ఋ | ఢ | ఛ | ర | భ | శ | ఋ | భి | ప | ఫ | ఛ |
| ఛ | గం | ప | ర | భ | ఋ | ఖై | త | ఋ | ర | త | శ | త | ప | భి |
| ఏ | ప | భ | శ | భి | ఋ | దీ | ర | ఛ | ప | ఏ | త | ఋ | శ | ఆ |
| పా | లు | ఘ | ఋ | ద్రా | ఛ | లు | అ | ధి | ప | తి | ఘ | ఘ | శ | ఆ |
| న | త | ఋ | భ | క్ష | ఛ | య | శ | భి | ఛ | ఘ | ఋ | ఏ | భ | ఢ |
| దా | ఋ | ఢ | ఏ | పం | భి | ఏ | అ | ను | కూ | ల | మై | న | త | య |
| య | ఛ | ఘ | శ | డ్లు | ఆ | త | భ | క్ష్య | కా | రు | డు | భ | ప | భి |
| కు | ఛ | ఘ | త | రా | జు | త | భి | ఋ | రొ | భ | భ | భి | ఏ | ఋ |
| లు | వ్రే | లా | డ | దీ | యు | ట | ఆ | త | ట్టె | ఘ | ఘ | ఆ | భి | ఘ |
| చె | త | ఋ | ఆ | ఋ | ర | య | భి | భ | త | ఋ | ఋ | ఏ | భి | ర |
| ర | ఆ | ఏ | ప | శ | ఏ | ఢ | భి | ఢ | ప | ఏ | ఋ | ఛ | ఛ | ఋ |
| సా | య | మాం | స | ము | ఆ | త | భ | ఢ | క్షు | ద | శ | య | భ | ఢ |
| ల | ఏ | ర | ఋ | ఋ | భ | త | ఆ | త | లు | య | శ | ఢ | ఛ | ఘ |
| ఢ | ఆ | భ | భ | ప | ఋ | ఆ | ఋ | ఏ | య | ఢ | ఆ | ఆ | ప | ఢ |
| శ | ప | ఢ | ప | ఆ | ర | ఢ | ఏ | శ | ఏ | శ | ఛ | ర | శ | ఋ |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. రాజు
2. ఖైదీలు
3. దయ
4. అధిపతి
5. పానదాయకులు
6. ద్రాక్షపండ్లు
7. చెరసాల
8. భక్ష్యకారుడు
9. అనుకూలమైన
10. గంపలు
11. రొట్టె
12. పక్షులు
13. వ్రేలాడదీయుట
14. మాంసము